
# లంగరు దొరకని నౌక

**కొంపెల్ల విశ్వం**




వినోద్ చెప్పిన ప్రపోజల్ విని విరాజితకి విపరీతమైన కోపం ముంచుకొచ్చింది

"ఏం, నేనంటే నీకు తమాషాగా అనిపిస్తోందా?" అంది సీరియస్‌గా.

ఆమె కోపం చూసి నిస్సహాయంగా నవ్వాడు వినోద్.

"నువ్వు చదువుకున్నదానివి. అలా అర్థం చేసుకోకుండా కోపం తెచ్చుకోవడం వద్ధతి కాదు. వినయ్ చావు బతుకుల్లో ఉన్నాడు. మందు లేమీ పనిచేయవని - అతన్ని బతికించాలంటే అతని మనసులోని కోరిక తీరాలని సైక్రియాట్రిస్టులు చెబుతున్నారు. వాళ్లమ్మగారు, నాన్నగారు కంటికి మింటికి ఏడుస్తున్నారు!" అని అనునయంగా చెప్పబోయాడు వినోద్.

"ఏడవనీయ్! మధ్యలో నే నేం చేస్తాను?" అంది విరాజిత అలక్ష్యంగా.

వినోద్ ఆమెవైపు కోపంగా చూశాడు.

అతని మొహంలోని కోపాన్ని చూసి కొద్దిగా చలించింది విరాజిత.

"సారీ! నీ క్కోపం వచ్చినట్లుంది" అందామె నొచ్చుకున్నట్లుగా.

"నీ మీద కోపం తెచ్చుకోవడానికి నే నెవర్ని?" అన్నాడు వినోద్ నిష్ఠూరంగా.

ఆమె అతని భుజ మ్మీద తల వాల్చి - "నువ్వలా అంటే నా కేడుపొస్తుంది. వినయ్ నీకే కాదు, నాకూ ఫ్రెండే. కాని ఇలా చేయాలంటే నా కెందుకో మనసొప్పుకోవడంలేదు, వినోద్!" అంది కళ్లు వాల్చుకుని.

"ఉత్త నాటకమేగా!" అంటూ ఆమె గడ్డం పట్టుకుని తలెత్తి ఆమె కళ్లల్లోకి చూస్తూ అనునయంగా అడిగాడు వినోద్.

"అయినా ..." అంటూ నసిగింది విరాజిత.

"నాకు తెలియదా విరూ! నువ్వు న న్నెంతగా ప్రేమిస్తున్నావో, కాని ఏం చేస్తాం! వినయ్ కూడా నిన్ను ప్రేమిస్తున్నాడని నాకు తెలియదు. అతను బయటపడి ఉంటే నేను నీకు దూరంగా ఉండేవాణ్ణి!"

"అంటే నా మనసుతో సంబంధం లేదన్నమాట!"

అత నా మాటకి చిన్నగా నవ్వి, "అది కాదు. వినయ్ వాళ్ల తల్లిదండ్రులకి ఒక్కగానొక్క బిడ్డ. బాగా గారాబంగా పెరిగాడు. తన క్కావాల్సింది మంకుపట్టుతో సాధించుకునే రకం. నీకు తెలియదు, మే మిద్దరం చిన్నప్పటి నుంచి కలిసి చదువుకున్నాం. ఒకసారి ఇంగ్లీషు టీచర్ అతన్ని కోప్పడిందని, ఆవిణ్ని ట్రాన్స్‌ఫర్ చేయించే వరకు క్లాసుకి రాలే దతను!" అన్నా డతను.

"కాని... ఇది ప్రేమ వ్యవహారం. ప్రేమలో బదిలీలు ఉండవు!"

"కానీ డబ్బున్నవాళ్లు అన్నీ కొనుక్కోవాలనే అనుకుంటారు. వాళ్లమ్మగారు నాతో ఏమందో తెలుసా! మా వాడు ప్రేమించి నమ్మాయి అతనితో పెళ్లికి ఒప్పుకుంటే ఆమె పేరిట లక్షల ఆస్తి రాసిస్తానని, డైమండ్ నగలో ఇస్తానని ... ఇం కా ... ఊటీలో ఉన్న బంగళా ..."

" స్టాప్ దట్ నాన్సెన్స్! అవన్నీ నీ సాటి అవుతాయా, వినోద్! ఐ లవ్ యు! రియల్లీ ఐ లవ్ యు డార్లింగ్!" అంటూ అత న్నింకా గట్టిగా పెనవేసుకుంది విరాజిత.

వినోద్ కళ్లల్లో మెరవు మెరిసింది.

"నిజంగా నే నదృష్టవంతుణ్ని విరూ! నీ ప్రేమ పొందటం నిజంగా నా కో వరం!" అన్నాడు పరవశంగా.

విరాజిత పెదవులు ఆనందంగా విచ్చుకున్నాయి.

"నా మీద ప్రేమతోనన్నా నే చెప్పిన మాట వినవూ!"

విరాజిత కినుకగా తలెత్తి, "మళ్లీ మొదటికే వస్తున్నావు!" అంది.

వినోద్ ఆమె ముంగురులు సవరిస్తూ, "వినయ్ కూడా మన ఫ్రెండే కదా! అతను మూర్ఖంగా చచ్చిపోతుంటే చూస్తూ కూర్చోగలమా! నేను ప్రేమించా నని తెలియక నిన్ను ప్రేమించాడు. నువ్వు కాదన్నావని తెలిసి తీవ్రంగా గాయపడ్డాడు. ముందతను కోలుకుంటే తర్వాత మనం నిజ నిజాల్ని చెప్పి, అతన్ని ఒప్పించవచ్చు. అతనికి ప్రాణభిక్ష, అతని తల్లిదండ్రులకి పుత్రభిక్ష పెట్టిన వాళ్లమవుతాం. ఏమంటావు?"

ఈసారి మొండిగా కాదనలేకపోయింది విరాజిత.


కొద్దిగా అయిష్టంతో కూడిన భావనతో తల వంకించింది.

*** *** ***

వినయ్ ఉన్న స్పెషల్ రూంలోకి అడుగు పెట్టింది విరాజిత.

వినయ్ తల్లి సత్యభామ విరాజిత వైపు 'ఎవరూ' అన్నట్లుగా చూసింది.

"నేను ... నేను ... నా పేరు విరాజిత" అంది




విరాజిత తడబడుతూ.

ఆ మాట వినగానే సత్యభామ కళ్ళు మెరిశాయి.

కొడుకు ఆ పేరును కొన్ని వేలసార్లు పలవరించడం ఆమె విన్నది. 'అంటే తన కొడుకు ప్రేమించిన పిల్ల ఈ పిల్లే నన్నమాట!'

వెంటనే ఆమె కళ్ళు చిట్లించి విరాజితని పరికించి చూసింది.

విరాజిత అందంకన్నా ఆమె ఒంటి మీద ఖరీదైన ఆభరణాలు లేకపోవడం ఆమెను నిరాశకు లోను చేసింది.

అయినా వినయ్ ప్రేమించిన అమ్మాయిని పిలిపించకపోతే తన కొడుకు బతకడని డాక్టర్లు చెప్పిన విషయం జ్ఞప్తికి వచ్చి, "రామ్మా! చూడు, వా డెల్లా అయిపోయాడో! బతక డంటున్నారు!" అంది బాధగా.

విరాజిత దిక్కు తోచనట్లుగా అలాగే నిలబడి వినయ్ కేసి చూసింది. ట్యూబు ద్వారా ఆక్సిజన్ అతని ముక్కులోకి వెళ్తోంది. అతని ఆకారం పూర్తిగా మారిపోయింది. కప్పిన దుప్పటిలోంచి కర్రలా కనిపిస్తున్నా డతను.

అతన్ని చూస్తే ఆమెకి వినోద్ తన నెందు కంత బతిమాలి పంపించాడో అర్థమయింది.

విరాజిత మెల్లగా స్టూలు మీద కూర్చుంది. ఆమె హృదయంలో అతని పట్ల కొద్ది కొద్దిగా జాలి కలగడం ప్రారంభమైంది.

"వాడు మాకు ఒక్కగా నొక్క బిడ్డ! వాడు లేకపోతే మేం బతకలేం. దయచేసి వాణ్ని కాపాడు! నీ చేతులు పట్టుకుంటాను!" అందామె గద్గదమైన స్వరంతో.

"దయచేసి మీ రలా అనొద్దు!" అంది విరాజిత బాధగా.

సరిగ్గా అప్పుడే వినయ్ తండ్రి ప్రకాశరావుగారు లోని కొచ్చారు.

"ఈ పిల్లే మన వినయ్ ప్రేమించి నమ్మాయి!" అంటూ విరాజితని అతనికి పరిచయం చేసింది సత్యభామ.

అతన్ని చూసి లేచి నిలబడి నమస్కరించింది విరాజిత.

అతను తల వంకించి, "మా వాడి కేం లోటని - వాణ్ని కాదన్నావ్!" అని అడిగారు సూటిగా.

విరాజిత అనుకోని ప్రశ్నకి జవాబు చెప్పలేకపోయింది.

"ఇప్పుడవన్నీ ఎందుకులెండి, మన వాడికి స్పృహ వచ్చి అమ్మాయిని చూస్తే అదే పదివేలు!" అంది సత్యభామ.

ప్రకాశరావుగారు మాట్లాడలేదు.

*** *** ***

వారం రోజులు గడిచాయి.

ఈ వారమంతా విరాజిత అక్కడే ఉంది. వినయ్ అపస్మారక స్థితిలో కూడా తన పేరు ఉచ్చరించడం ఆమె గమనించింది. అలాంటి తరుణంలో సత్యభామ బలవంతంగా విరాజిత చేతిలో వినయ్ చేతిని పెట్టి - "నేను వచ్చాను, విజయ్! నేను నీ విరాజితను వచ్చాను!" అని అనిపించేది.

మొదట్లో అలా అనడానికి గొంతు పెగిలిసినా అదొక సైకలాజికల్ ట్రీట్‌మెంట్‌లా విరాజిత అనక తప్పలేదు.

మధ్యమధ్యలో వినోద్ స్నేహితుణ్ని చూడడానికి వచ్చినప్పుడు విరాజిత మన సదేలా అయిపోయేది. తప్పు చేసినట్లు అనిపించేది. వినోద్ మాత్రం విరాజితకి, తనకీ మధ్య ఏమీ లేనట్లుగా ప్రవర్తించి వినయ్ తల్లిదండ్రులతో మాట్లాడి వెళ్లిపోతూండేవాడు.

ఆ రోజు వినయ్‌కి స్పృహ వచ్చింది.

సత్యభామ, ప్రకాశరావులు అంతకు ముందే స్నానం చేసి వస్తామని ఇంటికెళ్లారు.

వినయ్ కళ్ళు తెరిచి నీరసంగా విరాజితని చూశాడు.

మొదట ఆ కళ్లల్లో సంశయం, అపనమ్మకం కనిపించాయి.

ఆ తర్వాత ఆ కళ్ళు ఆనందంతో, విజయం సాధించే నన్న గర్వంతో మెరిశాయి. అతను అమాంతం తన అనారోగ్యం మర్చి విరాజితని కౌగలించుకుని గుండెల మీదకి లాక్కుని, "నా విరూ! వచ్చేశావా! నా కోసం వచ్చేశావా! ఐ లవ్ యూ, డార్లింగ్!" అంటూ ముద్దులతో ఆమెను ముంచేశాడు.

విరాజిత ఆ హఠాత్పరిణామానికి తెల్లబోయింది.

ఒక పక్క అతని స్పర్శ ఆమెలో జుగుప్స కలిగిస్తోంది. వెంటనే వినోద్‌కు అన్యాయం చేస్తున్నానేమో నన్న భావన హృదయాన్ని పిండేస్తోంది. సరిగ్గా అప్పుడే లోపలికి రాబోతున్న వినోద్ ఆ దృశ్యం చూసి ఒక్క క్షణం వెనక్కి తగ్గాడు.

అతను రావడం గమనించిన విరాజిత సిగ్గుతో, అవమానంతో బలవంతంగా వినయ్ చేతుల నుండి బయటపడి ఎరుపెక్కిన మొహంతో గదిలో నుంచి బయటకు పరుగెత్తింది.

వినోద్ ఆ విషయాన్ని పట్టించుకోనట్లుగా వినయ్ మంచం మీద కూర్చుని, "ఏ వెరీ గుడ్ డే! నువ్వు కోలుకున్నావ్!" అన్నాడు పలకరింపుగా.

వినయ్ నవ్వుతూ, "నా విరూ వచ్చేసిందిగా! నా కిం కెలాంటి జబ్బూ లేదు" అన్నాడు.

అదే సమయంలో లిఫ్ట్‌లో కిందికి వెళ్లిపోడానికి నిలబడ్డ విరాజితకి లిఫ్ట్‌లో నుంచి బయటకు వస్తున్న వినయ్ తల్లిదండ్రులు కనిపించారు.

"అదేమిటి, వా ణ్నిలా వదిలేసి ఎక్కడికి?" అ నడిగింది సత్యభామ ఆశ్చర్యంగా.

"అతనికి స్పృహొచ్చింది" అంది విరాజిత పొడిగా.

"అయితే నువ్వు కనిపించకపోతే మళ్లీ అప్‌సెట్టవ్వడూ! పద! డాక్ట ర్లేం చెబుతా రో అడుగుదాం!" అన్నాడు ప్రకాశరావు.

విరాజిత గత్యంతరం లేనట్లుగా వారి ననుసరించి వినయ్ గదిలోకి వెళ్లింది.

స్పృహలోకి రావడమే కాదు, హాయిగా కబుర్లు కూడా చెబుతున్న కొడుకుని చూసి ప్రకాశరావు, సత్యభామ ఉబ్బి తబ్బిబ్బయ్యారు. వెళ్లి ఆనంద బాష్పాలతో కొడుకుని కౌగలించుకున్నారు.

మెల్లిగా వినోద్ పక్కకొచ్చి నిలబడింది విరాజిత.

"నే నింకా ఉండాలంటున్నారు!" అంది బాధగా గొణిగినట్లు.

"ఊఁ."

"కాని అతను మితిమీరి ప్రవర్తిస్తునాడు. నాకు నచ్చడం లేదు."

"కొంచెం ఓర్చుకో! అతను పేషెంటని మరచిపోకు. నే నేం అపార్థం చేసుకోనులే!" నవ్వుతూ చిన్నగా చెప్పి వెళ్లిపోయాడు వినోద్.

*** *** ***

ఎన్ని మందులకీ కోలుకోని వినయ్ విరాజితని చూసి అసలు జబ్బు పడనట్లుగా హుషారుగా ఉండటం డాక్టర్లకి కూడా ఆశ్చర్యాన్ని కలిగించింది.

"ఇది పూర్తిగా సైకలాజికల్ సమస్య. మళ్లీ అతను గాయపడకుండా చూడాలి. వీలైతే కొన్నాళ్లు వీళ్లిద్దరినీ ఎటైనా పంపించండి. అతను పూర్తిగా మని షవుతాడు!" అన్నారు డాక్టర్లు.

ప్రకాశరావు వెంటనే ఊటీకి వాళ్లిద్దరికీ టికెట్లు తెప్పించాడు.

"ఇదేమిటీ, న న్నడక్కుండా. నేను వెళ్లను!" అంది విరాజిత మొండిగా.

సత్యభామ విరాజిత చేతులు పట్టుకుంది.

"నాకు పుత్ర భిక్ష పెట్టావు. నువ్వు కాదంటే వాడు మళ్లీ నాకు దక్కడు. కొన్నాళ్లు వాడికి మానసిక బలం వచ్చేవరకూ మాకు సహకరించు!" అంది సత్యభామ కన్నీళ్లతో.

"మా వాళ్లకి తెలిస్తే ...?"

"మేం నీ తల్లిదండ్రులకు నచ్చచెబుతాం!" అన్నాడు ప్రకాశరావు.

విరాజిత ఆ రాత్రి రహస్యంగా వినోద్‌కి ఫోన్ చేసింది. కాని వినోద్ రెండ్రోజుల క్రితం వాళ్ల నాన్నగారికి బాగుండక ఊరెళ్లాడని తెలిసి హతాశురాలయిం దామె.

ఆ మర్నాడు ఫస్ట్‌క్లాస్‌లో వినయ్‌తోపాటు విరాజిత ఊటీకి బయలుదేరక తప్పలేదు.

*** *** ***

పదిహేను రోజు లనుకున్న ఊటీ ట్రిప్పు వారంలో ముగిసి వినయ్-విరాజితలు ఇల్లు చేరారు.

"ఏమి టింత తొందరగా వచ్చేశారు?" అనడిగింది నత్యభామ ఆందోళనగా.

"అబ్బా! అక్కడ చాలా చలిగా ఉంది. తట్టుకోలేకపోయాము" అన్నాడు వినయ్

"అవును మరి, మీ నాన్నకు ఏమీ తెలియదు, అక్కడి కనలు పెళ్లయ్యాక వంపించాలి మరి!" అంది నత్యభామ.

విరాజిత తల వక్కకి తిప్పుకుని, "నే నింటికి వెళ్తానండీ!" అంది.

"నరేనమ్మా! ఎలాగూ తొందర్లో మా ఇంటికి వచ్చేదానివేగా! వెళ్లిరా!" అంది నత్యభామ.

ఆ మాట విని ఉలిక్కిపడినా, విరాజిత వినయ్ ఎదురుగా ఉండటంతో మరేం తర్కించక వెళ్లిపోయింది.

"అలా ఉన్నావేమిటి విన్నూ! ఏం జరిగింది?" అనడిగింది నత్యభామ కొడుకుని దీక్షగా చూస్తూ.

వినయ్ కాసేపు తటపటాయించాడు చెప్పడానికి.

"త నదేలా బిహేవ్ చేస్తోంది ఇష్టం లేనట్లు!" అన్నాడు చివరికి.

నత్యభామ నవ్వింది. "ఆడపిల్లలు పెళ్లికి ముందు అలానే ఉంటారు. అభద్రతా భావం ఉంటుంది వాళ్ల మనసుల్లో. ఇంకెంత, ముహూర్తాలు పెట్టించేస్తాములే!" అంది.

"ఈజిట్!" ఆశ్చర్యపోతూ అడిగాడు వినయ్.

"ఎస్, మై చెయిల్డ్!" అంది నత్యభామ నంతోషంగా.

*** *** ***

"ఎవ ర్నడిగి ఈ పెళ్లికి ఒప్పుకున్నారు?" ఆవేశంగా అడిగింది తల్లిని విరాజిత.

విరాజిత తల్లి అంతకన్నా ఆశ్చర్యపోతూ, "నువ్వు వినయ్‌ని ప్రేమించలేదా?" అనడిగింది.

"లేదు! లేదు! లేదు!" అంటూ అరిచింది విరాజిత.

"మరి ను వ్వతనితో ఊటీ ఎందుకెళ్లావు?"

విరాజిత ఆ ప్రశ్నకి వెంటనే జవాబు చెప్పలేకపోయింది.

అదే అవకాశంగా తీసుకుని శ్యామల రెచ్చిపోయింది.

"అతనితో బలాదూరు తిరిగి ప్రేమించలేదంటే నమ్మేంత వెర్రిదాన్ని కాదు. నిజానికి అంత గొప్ప నంబంధం భర్తని పోగొట్టుకున్న నేను ఈ జన్మలో తేలేను. పైగా వాళ్లు నీ అన్నకి ఉద్యోగ మిప్పిస్తా మన్నారు. నీ చెల్లెలి పెళ్లి కూడా చేస్తామన్నారు. ఇది నిజంగా మనం అనుకోకుండా కలిసొచ్చిన అదృష్టం!" అంది శ్యామల.

విరాజిత తల్లి కేసి నిస్సహాయంగా చూసింది.

"అమ్మా! నీ కెలా చెప్పాలో నాకు తెలియడంలేదు. నేను వినోద్‌ని ప్రేమించాను. వినయ్ జబ్బున పడితే ప్రేమించినట్లు నటించమంటే నటించాను. దయచేసి న న్నర్థం చేసుకో! ఆ నత్యభామ మన పేదరికాన్ని అవకాశంగా తీసుకుని తన స్వార్థం కోసం మనకి ఆశలు చూపించి నన్ను కోడల్ని చేసుకోవాలనుకుంటోంది. నే నిప్పుడే వస్తాను!" అంటూ ఆమె గబగబా వినోద్ రూమ్‌కి పరుగెత్తింది.

నూట్‌కేస్ సర్దుకుంటున్న వినోద్ విరాజితను చూసి నవ్వుతూ, "ఎప్పొడొచ్చావు?" అన్నాడు.

"పొద్దునే!" అంది విరాజిత సీరియస్‌గా.

"కంగ్రాట్స్! మీ పెళ్లికి నే నుండలేకపోతున్నాను. అర్జెంట్‌గా బొంబే వెళ్లే పని తగిలింది!" అన్నాడు వినోద్.

అతని మాటలకి నివ్వెరపోయింది విరాజిత.

"ఏమిటి, జోక్ చేస్తున్నావా?" అంది కోపంగా.

"మీ పెళ్లి శుభలేఖలు అచ్చవుతుంటే జోక్ ఎలా చేస్తాను?"

"ఇదంత నాకు తెలియకుండా జరిగింది, వినోద్! అనలు నువ్వేగా న న్నీ రొంపిలోకి దింపింది! ఇప్పుడు కొంచెం కూడా అర్థం చేసుకోకుండా మాట్లాడత వేమిటి?" అనడిగింది విరాజిత రోషంగా.

"అవును, ఏదో కాస్త నాటక మాడమంటే ను వ్వందులో జీవించేశావు. అవునులే, డబ్బంత పనీ చేస్తుంది. నేను నిన్ను హనీమూన్ కూడా వెళ్లమన్నానా?" అన్నాడు వినోద్ కోపంగా.

అతని మాటలకి తెల్లబోయింది విరాజిత.

"నే నెంత విశాల దృక్పథం ఉన్న మనిషినైనా, నా భార్య పవిత్రంగా ఉండాలని అనుకోవటం తప్పు కాదనుకుంటాను. నువ్వు నన్ను ప్రేమించిన నంగతి వినయ్‌కి చెప్పకుండా పెళ్లి చేసేసుకో! ఆల్ ద బెస్ట్!" అంటూ నూట్‌కేను తీసుకుని మరో మాటకి అవకాశమివ్వకుండా గదిలో నుంచి బయటకు వచ్చాడు వినోద్.

విరాజిత గుండెలో రాయిలా పేరుకున్న దుఃఖాన్ని కన్నీరుగా మార్చుకుంటూ ఇల్లు చేరింది.

*** *** ***

"ఏం చేసి తగలడ్డావు? ఆ పిల్లాడు నిన్ను చేసుకోనని చెప్పమన్నాడట! కాళ్లదగ్గరకి వచ్చిన అదృష్టం కాకులు తన్నుకుపోయి నట్లయింది. వాడితో పదిరోజులు బలాదూరు తిరిగొచ్చావని బంధువులకు తెలిసిపోయింది!" అంటూ తల్లి ఏడుస్తుంటే నివ్వెరపోయింది విరాజిత.

వెంటనే పొంగుకొస్తున్న ఆవేశంతో వినయ్ వాళ్లింటి కెళ్లింది.

"వాడు గదిలో ఉన్నాడు, మాట్లాడు!" అంది నత్యభామ.

విరాజిత అతని గదిలోకి వెళ్లి - "నేను ఆట వస్తువ ననుకున్నావా? ఆడి విరిచిపారేయడానికి?" అని అడిగింది ఆవేశంగా.

వినయ్ ఆమెను నిదానంగా పరికించి చూస్తూ, "సారీ, విరాజితా! నువ్వు వినోద్‌ని ప్రేమించిన విషయం నాకు తెలియదు! నిన్ను మనసారా ప్రేమించిన మాట వాస్తవమే! నువ్వు లేకపోతే బతకలే ననుకోవటమూ నిజమే. కాని వినోద్ నా ప్రాణ స్నేహితుడు. ను వ్వతన్ని ప్రేమించావని తెలిసి నిన్ను నే నెలా చేసుకుంటాను?" అన్నాడు బాధగా.

విరాజిత అతని మొహంలోకి దీక్షగా చూస్తూ, "ఎవరు చెప్పా రీ నంగతి?" అనడిగింది.

"నిన్న మీ ఇద్దరూ మాట్లాడుకుంటూండగా నే నక్కడికి వచ్చాను. అయామ్ వెరీ సారీ! నేను కోరుకున్న మనిషి మనసా, వాచా నన్ను ప్రేమించా లనుకోవడంలో తప్పుందంటావా?"

లేదన్నట్లుగా ఆమె తల తిప్పి బయటికొచ్చింది.

"ఏమంటున్నాడు?" అనడిగింది నత్యభామ.

విరాజిత ఆమెవైపు నిస్తేజంగా చూసి, "వినోద్‌ను ప్రేమించిన నన్ను చేసుకోలేడట! వినోద్‌కి అన్యాయం చేయలేడట!" అంది.

"అవును, వా డన్నదాంట్లో తప్పేముంది? ఆ వినోద్ ప్రేమలో నిజాయితీ లేదు!" అంది నత్యభామ.

విరాజిత ఆమెవైపు కోపంగా చూసి, "మీరే... నా జీవితం నాశనం చేశారు! వినోద్ ఊళ్లో లేనప్పుడు బలవంతంగా నన్ను వినయ్‌తో ఊటీ వంపించారు. వినోద్ నన్ను అపార్థం చేసుకున్నాడు!" అంది ఏడుస్తూ.

నత్యభామ ఆమెవైపు పిచ్చిదాన్ని చూసినట్లు చూసి, "వినోద్ అపార్థం చేసుకోలేదు. డబ్బుకు అమ్ముడుపోయాడు. నిన్ను వినయ్‌తో ఊటీ వంపమని నలహా ఇచ్చిం దతనే. ఆ టైముకి ఊళ్లో లేకుండా కావాలని తప్పుకున్నదీ అతనే! నేను నా కొడుకుని దక్కించుకోవటం కోసం విసిరేసిన లక్షల డబ్బుతో వ్యాపారం నిమిత్తం బొంబాయి వెళ్తున్న దతనే! అతను నిజమైన ప్రేమికుడు కాదు. జీవితాన్ని వ్యాపారంగా మలచుకుని మెట్లెక్కగల స్వార్థపరుడు!"

ఆవిడ చెప్పిన నిజాలు విరాజిత అమాయక హృదయాన్ని తూట్లు పొడిచాయి. మెదడు జీర్ణించుకోలేకపోయింది.

తర్వాత ఆమె ఏమైందో చెప్పడం వృథా!

బతికుంటే పిచ్చిదై ఉంటుంది.

భరించలేకపోతే చచ్చిపోయి ఉంటుంది. ★

## గ్రీన్ టీ

సాధారణమైన టీ డికాక్షన్‌ను బ్లాక్ టీగా పరిగణిస్తారు. కాని జపాన్‌లోని ప్రముఖ వ్యాపార సంస్థ గ్రీన్ టీ పొడిని అమ్ముతుంది. దీన్ని ఎప్పుడైనా సరే నోట్లో వేసుకుని నమల వచ్చు. గ్రీన్ టీ చేయటానికి టీ ఆకులను ఉడకబెట్టాల్సిన అవసరంలేదు. గ్రీన్ టీ ఆకుల్ని తినటమే గ్రీన్ టీ. ఇది తీసుకోవటం వలన డయాబిటీస్, కొలెస్ట్రోరోల్ తగ్గుతాయి. దంతక్షయం నివారణ అవుతుంది. ఈ టీలో ఉండే వగరు, చేదు పదార్థం వలన ల్యూకేమియాను, ఎయిడ్స్‌ను కలగచేసే హ్యూమనోడెఫీషియన్సీ వైరస్‌ను అదుపులో ఉంచుతాయట. అయితే ఇక టీ ప్రియులంతా బ్లాక్ టీకి గుడ్‌బై చెప్పి గ్రీన్ టీ ఆరగిస్తారా?

సన్ (రైల్వేకొండాపురం)